జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 16 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
శుక్రవారం ,19, జులై 2024 5 పేజీలు

## జోరుగా ,సాగు,తోంది



5లో..

# అట్టహాసంగా రైతు రుణమాఫీ



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఏకకాలంలో రుణమాఫీ పట్ల హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు

బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న రైతులు

**నిజామాబాద్, జూలై 18 ప్రజా జ్యోతి (బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మా శరత్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పరస్పరం మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా బోధన్ మండలానికి చెందిన యువ రైతు రవి మాట్లాడుతూ, రూ. 2 లక్షల రుణమాఫీ అమలులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రుణమాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతును నిలబెట్టే నాయకుడు రాష్ట్రంలో లేకుండాపోయారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటుతో సాగు రంగంపై గట్టి నమ్మకం ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6098 కోట్ల రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో రూ. 226 కోట్లు రుణమాఫీ కింద రైతుల అకౌంట్లలో పడ్డాయని సీఎం తెలిపారు. గత పాలకుల కారణంగా రాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయి, ప్రతీ నెల రూ. 7 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని అన్నారు. అయినప్పటికీ, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని అన్నారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పం అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**ఎడపల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఎడ్డపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి గా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ మొదటి విడత లో భాగంగా రైతులు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్,ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు,ప్రమీల బంజ కామప్ప,రాజకుమార్,మచ్చూరి గంగాధర్,రత్నాకర్ రెడ్డి,నవీన్,బుడ్డ పోశెట్టి,శివ,రాంప్రసాదరావు, సరిదాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి**
**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**నిజామాబాద్,జూలై 18 (ప్రజా జ్యోతి (బ్యూరో) :** మండల ప్రత్యేక అధికారులు, నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెక్ అప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికోసారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో పరిస్థితులను తెలుసుకోవాలని



అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెరువులు, కాలువ గట్లపైనే కాకుండా ఇతర అనుకూల ప్రదేశాలను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలను సందర్శించి, ఎక్కడైనా లోటుపాట్లు నెలకొని ఉంటే, వాటిని సరిచేయాలని, అవసరమైన చోట మొక్కలు నాటించాలన్నారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,వినయ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 18**

మండలంలోని కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఋణమాఫీ చేసి ప్రజా పాలన ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భరత్,వేములపల్లి శ్రీనివాస్, విఠల్,ప్రసాద్,సోముల్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 18 :** రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ కిషన్ సెల్ మండల అధ్యక్షులు ఆగంటి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకాన్ని చేపట్టారు. గురువారం రైతుల పక్షపాతిగా రైతుల సంక్షేమాన్ని అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డిలు రైతు రుణమాఫీ మొదటి విడత లో భాగంగా అమలు చేయడంతో కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలోని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఏడు నెలల్లో రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, సాయ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఊర పండగ సంబరాలు



**సిరికొండ జూలై 18 ప్రజాజ్యోతి ప్రతినిధి**

మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం ఊర పండుగను ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మామిడి రాములు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రాతి విగ్రహాలు ఏర్పాటు చేయకుండా కట్టె విగ్రహాలతోనే ఊర పోచమ్మలు తదితర విగ్రహాలను ఏర్పాటు చేశారని ఇప్పుడు రాతి విగ్రహాలతో అంగరంగ వైభోగంగా ఊర పండుగను నిర్వహించినట్లు తెలిపారు గ్రామంలో ప్రజలు మూగజీవాలు పెంపుడు జంతువులు సాధు జంతువులు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని వుర పండుగలు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు బోనాలు సమర్పించుకున్నారు గ్రామ ప్రజలు యువకులు మహిళలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ మార్గదర్శి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నకు విప్లవ జోహార్లు

**సిరికొండ, జూలై 18 ప్రజా జ్యోతి (ప్రతినిధి)**



సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ , రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ తేదీ 16 నాడు ఖమ్మం పట్టణంలో రైలుప్రమాదంలో మరణించాడని, ఆయన మృతి విప్లవోద్యమానికి తీరని లోటు అని, ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు సిపిఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ నివాళులు అర్పించారు. సిరికొండ మండల కేంద్రంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు కామ్రేడ్. రాయల. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలతో నివాళులు హార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: కామ్రేడ్. రాయల. చంద్రశేఖర్ సుదీర్ఘ రాజకీయం అనుభవము కలిగిన వారు. విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్యంగాను, బహిరంగంగాను అనేక ఒడుదొడుగులను ముందుకు సాగిన గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఉద్యమ నిర్మాణం కోసం తనదైన చెరిగిపోని ముద్ర వేసిన వాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అఖిల భారత స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేసిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన రైతు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. దేశంలో కనీస మద్దతు ధరల కోసం, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు కోసం జరుగుతున్న పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చాకు తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించారన్నారు. రాష్ట్రస్థాయిలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రైతాంగ ఉద్యమం కోసం కృషి చేశారు. గత వారం రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన సంయుక్త కిసాన్ నేషనల్ జనరల్ బాడీ సమావేశానికి హాజరై వచ్చారు. కామ్రేడ్ చంద్రశేఖర్ గారి మరణం విప్లవోద్యమానికి తీరని లోటు. వారి మృతికి సీపీఎంఎల్ (మాస్ లైన్) సిరికొండ మండల కమిటీ తన సంతాపాన్ని వ్యక్తం చేస్తుంది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నదన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్, మండల నాయకులు పి. రమ, జి. సాయరెడ్డి, ఎమ్. లింబాద్రి, ఈ.రమేష్, ఎస్. కిశోర్, కె. ఆశిష్, ఎమ్. లింబయ్య, నాగన్న, ఆర్. పుష్పలత, ఎస్. రాజాగంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం





**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు**

**ప్రజా జ్యోతి,జులై 18 నిజామాబాద్ (బ్యూరో):** రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందనీ పిసిసి సెక్రెటరీ రాంభూపాల్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పటాకులు కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నాడు అసెంబ్లీ ఎన్నికల్లో నాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలా పలుమార్లు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే అన్నారు. మాటకు కట్టుబడి.. మాట నిలబెట్టుకోను కోసం కాంగ్రెస్ పార్టీకి చెల్లుతుందని అన్నారు. ఈరోజు లక్ష లోపు రుణమాఫీ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఆగస్టు 15 లోపు 2 లక్షల లోపు రైతుల రుణాలు మాఫీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. గతంలో కాంగ్రెస్ అధిష్టానం సోనియాగాంధీ నేతృత్వంలో 2004, 2009 లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాఫీ చేసామని, ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసి మరో మారు రైతుల పక్షపాతి అని నిరూపించామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రైతుల బాధలను గుర్తించి అప్పుల నుంచి విముక్తులను చేసినటువంటి కాంగ్రెస్ సర్కారులు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయానికి రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ ప్రమోద్, వైసాక్షి సంతోష్, కేశ మహేష్, రాజేంద్రప్రసాద్, చరణ్, బాలకిషన్, మంచిరెడ్డి సూరి, మధు, విపుల్ గౌడ్, శోభన్, కుద్దూస్, అపర్ణ, తంబాకు చంద్రకళ , ఉష, విజయలక్ష్మి, విజయ రాణి, సుజాత, యశోద

# అట్టహాసంగా రైతు రుణమాఫీ

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఏకకాలంలో రుణమాఫీ పట్ల హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు**

**బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న రైతులు**



**బోధన్,జూలై 18 : (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది.రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మా శరత్ రెడ్డి,ట్రైనీ కలెక్టర్ సంకేత్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్,జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు.రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పరస్పరం మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా బోధన్ మండలానికి చెందిన యువ రైతు రవి మాట్లాడుతూ,రూ. 2 లక్షల రుణమాఫీ అమలులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రుణమాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని,ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు.గత పది సంవత్సరాల నుండి రైతును నిలబెట్టే నాయకుడు రాష్ట్రంలో లేకుండాపోయారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటుతో సాగు రంగంపై గట్టి నమ్మకం ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ,రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ.6098 కోట్ల రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని వివరించారు.ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో రూ.226 కోట్లు రుణమాఫీ కింద రైతుల అకౌంట్లలో పడ్డాయని సీఎం తెలిపారు.గత పాలకుల కారణంగా రాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయి, ప్రతీ నెల రూ. 7 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని అన్నారు. అయినప్పటికీ, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని అన్నారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పం అని సీఎం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే రాక

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 18 :** నేడు రెంజల్ మండలానికి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సాటాపూర్ సామియా ఫంక్షన్ హాల్ లో ఉదయం 9:30 గంటలకు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ చేసిన సందర్భంగా సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు .

## జోరుగా ,సాగు,తోంది

**ధర్పల్లి (ప్రజా జ్యోతి )18 జులై**



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి జూన్ నెలలో వరి నారు పోసిన రైతులు మొన్నటి వరకు వర్షం కోసం మొగులుకు మొహం పెట్టి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది తాజాగా జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ వర్షాలు కురుస్తుండడంతో సాగుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడింది దీంతో రైతులు వరి నాట్లు వేసే పనిలో నిమగ్నమై ఉన్నారు సాగు పనులు ఊపదుకోవటంతో ట్రాక్టర్లు కూలీలకు మంచి డిమాండ్ ఏర్పడింది కేజీవిల్ దున్నటానికి గంటకు 1500 రూపాయలు కూలీలకు 400 నుండి 500 వరకు చెల్లిస్తున్నారు వరి నాట్ల సమయంలో బీహార్ నుండి సైతం వలస కూలీలు ఇక్కడి ప్రాంతానికి వచ్చి వరి నాట్లు వేస్తుంటారు ప్రతి సీజన్లో వరి నాట్లు వేసి ఎంతో కొంత సంపాదిస్తున్నారు ఎకరం వరి నాటడానికి గాను 4200 నుండి 4,500 వరకు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు ఇప్పటివరకు దాదాపు 70% వరకు వరినట్లు వేసినట్లు అంచనా ఉంది మరో మూడు రోజులు వాతావరణం ఇలాగే కొనసాగి వర్షాలు కురిస్తే వరి నాట్లు పూర్తయితాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 18** మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద గురువారం మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ మొదటి విడత లో భాగంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మర గంగారెడ్డి, విండో చైర్మెన్ అశోక్,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,దయాకర్ రావు,శ్రీనివాస్,రాము,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,వినయ్ రెడ్డీ చిత్రపటాలకు పాలాభిషేకం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 18**

మండలంలోని కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఋణమాఫీ చేసి ప్రజా పాలన ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భరత్,వేములపల్లి శ్రీనివాస్, విఠల్, ప్రసాద్, సోముల్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.